భారతి

# జానకి

పి. వి. రమణయ్య గారు


౧

జానక్కి పదేళ్లు వెళ్లి పదకొండో యేడు వచ్చింది. రామారావు గారికి జానకి పెండ్లి విషయమైన తొందరేమి తల్లో దూరినట్లే లేదు. పూర్వకాలం మెట్రిక్యులేషణ్ ప్లీడరే అయినప్పటికిన్నీ సంపాదన బాగానే వుండేది. ఉదయం లేవడంతోనే తన పార్టీలేమో తానేమో కాని సంసారం గొడవే లేదు. సావిత్రమ్మగారే సంసారమంతా దిద్దుకునేది. రామారావుగారితల్లి వెంకమ్మ గారికి డెబ్బైయేళ్లున్నా అల్లాగే తిరుగుతూ, కోడలిపై సవాళ్లుచేస్తూ మనమరాలు మనవిడితో కాలక్షేపం చేస్తూవుండేది. ఇరుగుపొరుగమ్మలు "ఇంకా జానకిపెళ్లి సంగతే అనుకొన్నట్లులేదే! మగవాళ్లకేం తెలుస్తుందమ్మా? మీరైనా తొందర చెయ్యొద్దు? రామారావుగారికి కోర్టు చల్లగావుంటే సంసారమోపని లేదు" అని వూసుపోనప్పుడల్లా వారిదేమో పుట్టిమునిగినట్లు తొందర పెడుతూవుండేవాళ్లు. ఈమాటలమీద యింట్లో ఆడవాళ్లకు కొంచెము తొందర పుట్టింది. రామారావుగారు కోర్టునుంచి వచ్చి కాఫీత్రాగి పడకకుర్చీమీద వాలి జానకిని దగ్గర తీసికొని, పాట పద్యం ముచ్చటపెట్టి యేదో ఆనందంఅనుభవిస్తూవున్నాడు. నిమ్మపండువంటి శరీరకాంతి, నీలాలవంటికండ్లు, ముత్యాలవంటి పళ్లవరుస, కెంపువంటి పెదవితో ముద్దులు మూటగట్టుచూ "రుక్మిణీకళ్యాణంలో మూడు పద్యాలొచ్చాయి నాన్నా!" అని "దేవకీసుతు కోర్కె తీగలు వీడంగ వెలఁదికి మైదీగ వీడఁ దొడఁగె" అని చదివేసరికి రామారావుగారికేదో కొంత ముఖంలో మార్పు కనిపించింది. ఇంతలో తల్లి కోడలితోసహా వచ్చి త్వరలో జానకిపెళ్లియత్నాలు చేస్తేనే కాని వురేసుకొని చస్తామని యేవేవో పిచ్చిమాటలు మాట్లాడి రామారావుగారితల్లో దూరేటట్లు చేశారు. నాటినుండి రామారావుగారు కోర్టువ్యవహారాలతోపాటు జానక్కి సంబంధాలనుకూడ విచారించడానికి మొదలుపెట్టారు. ఎన్ని విచారించినా, చదువుంటే ఆస్తిలేనివారు; ఆస్తుంటే చదువులేనివారు; ఈ రెండు వుంటే బుద్ధిలేనివారు; రూపంలేనివారు; ఇన్నిటికీ యేదో కొంత సమాధానం పెట్టుకుంటే వేలువేలు కట్నాలడిగేవారు. పోనీ యేదో యింతడబ్బు పారేసి ఒకల్లుడిని కొనెయ్యడానికి రామారావు గారికి పిత్రార్జితం లేనేలేదు సరికదా, స్వార్జితంకూడ పదివేలు ఖర్చుపెట్టి కట్టించుకొన్న యిల్లుతప్ప మరేమి లేదు. బాగా సంపాదిస్తాడన్నమాటే కాని, గడ్డితిని కడుపుగట్టుకొనే బాపతు కాక

పోవడంచేత, యేదో దానమని ధర్మమని రేపు అనే చింతలేకుండా ఖర్చవుతూనే వుండేది. పైగా వరకట్నాలు, కన్యాశుల్కాలు అంటే రామారావు గారికి అసహ్యాం. అనేకమారు లు కూడవని బ్రహ్మాండమైన ఉపన్యాసాలు కూడా యిచ్చారు. ఇల్లా విచారించడంలోనే జానక్కి పధమూడో యేడుకూడ వచ్చేసింది. ఒడ్డూ పొడుగుగల మంచిపుటక కనుకను, జానకితోటి పిల్లలు పెద్దవాళ్లగుటచేతను, ఆడ వాళ్ల కసలే నిద్రాహారాలు వుండేవేకావు. సరి యైన సంబంధం కుదరలేదనుచింత, దానికి తోడు యింట్లో ఆడవాళ్లు వేపుకతిండంచేతను రామారావుగారికి కూడ నిద్రాహారాలు మం దగించాయి.

౨

ఆరోజుమహాశివరాత్రి. స్థలమాహాత్మ్య మో స్థాణుని మాహాత్మ్యమో కాని విశ్వేశ్వ రుని దర్శనానికి వేలకొలది జనం వూరూరు నుంచి వచ్చారు. బ్రహ్మాండమైన గుడి; గుడిప్రక్కనే సరోవరం; ఊరుచుట్టూ యెత్తైన కొండలు; కొండలను చుట్టుకొని చిన్న యేరు; ఏపక్క చూచినా తోటలు. గుర్తున్నవాళ్లం తా వూళ్లో వాళ్లవాళ్లబంధుమిత్రు లిండ్లల్లో బసచేశారు. లేనివాళ్లు తోటల్లో మామిడిచెట్ల క్రింద, కొబ్బరిచెట్లక్రింద చెట్టుకొకరు, పుట్ట కొకరుచేరి వండుకొని తింటూ, వొకటిరెండు రోజులు ముందుగాకూడ వచ్చి బసచేశారు. ప్రతిసంవత్సరం యిల్లాగే వస్తారు. సాయం




"రామారావుగారు 'శెవరబ్బా' అని మరీ ఆలోచనలో పడ్డారు"

ం అయిదుగంటలవేళకు రామారావుగారింటిముందు జట్కాబండి వచ్చి నిలిచింది. రామారావుగా రప్పుడే కోర్టునుంచి వచ్చి యేదో ఆలోచిస్తూ పడకకుర్చీమీద పడుకొని చేతిలోని వార్తాపత్రికను పొట్టమీదనుంచుకొని యెవరా అనికాబోలు చూస్తూవున్నారు. ఇంతలో యిరువైయేండ్లయువకుడు కాలికి జోడు, కండ్లకద్దాలు, పచ్చనిశరీర కాంతి, చెక్కు చెదరకుండ పైకెగదువ్విన క్రాఫుతో బండి దిగాడు. రామారావుగా 'రెవరబ్బా' అని మరీ ఆలోచనలో పడ్డారు. ఇంతలో దాదా పరవైయేండ్ల ముసలి వితంతువు బండి దిగింది. రామారావుగారు చట్టన లేచి "ఓహో! మహాలక్ష్మమ్మగారు! యేమిటీ! యెక్కడనుంచీ యీరాక? తలవని తలంపుగా వచ్చారు." అంటూ నెమ్మదిమీద యువకు డెవడో కనుగొనవచ్చునని కాబోలు, యిద్దరిని లోపలికి తీసికొని వెళ్లారు. వెంకమ్మగారు, జానకి, సావిత్రమ్మగారు, పొరుగింటి సీతమ్మ విస్తళ్లుకుట్టుకొనుచు యేవో కబుర్లు చెప్పకొంటూ వుండగా మహాలక్ష్మమ్మ, సుందరుడు రామారావుగారితో కూడ లోపల ప్రవేశించారు. వెంకమ్మగారికి, మహాలక్ష్మమ్మగారికి యేదో దూరబంధుత్వం వున్నమాట నిజమే కాని చిన్నప్పటినుండీ యిద్దరికీ స్నేహం లావు. సుందరం మహాలక్ష్మమ్మ చెల్లెలుకొడుకని, యఫే చదువుచున్నాడని, పెళ్లిసంబంధాలనేకాలు వస్తున్నా యింకా యేదీ నిశ్చయించుకోలేదని, యేవేవో ప్రసంగాలమధ్య తెలిసికోగలిగారు. రామారావుగారి కేమోగాని చిరపరిచితుడి మల్లేనే సుందరం అల్లుడయితే కృతార్థుణ్ణవుతా నని అనుకొన్నాడు. సుందరం మొదటిచూపుతోనే జానకి నీడ్చి హృదయంలో వేసికొన్నాడు. స్వతంత్రులము కాము సుమా తొందరపడవద్దని వారించినా అన్నట్లు వారచూపు చూచింది జానకి.

సాయంకాలం దేవుడి దర్శనానికి ఆడవాళ్లను వెంటబెట్టుకొని సుందరం వెళ్లాడు. జనసమ్మర్దంలో జానకి తప్పిపోయింది. ఆడవాళ్లు భయపడ్డం మొదలుపెట్టారు. సుందరం భయపడవద్దని వోదార్చి వెతకడానికి బయలుదేరాడు. ఒకగంట తంటాలుపడి, కండ్లనీరు గ్రుక్కుకొనుచు తనవాండ్లను తప్పిపోయినందులకు దుఃఖిస్తూవున్న జానకిని యేటివొడ్డున కనుగొన్నాడు. సుందరాన్ని చూడగానే, సంతోషము, సిగ్గు మిళితమైపోయింది జానకికి. పక్షులు ప్రేమగీతాలు పాడుతున్నాయి. సుఖానికి దుఃఖానికి యెంత దవ్వో లేదని తెలుపుచున్నట్లు ఆపైన్నే కొండలు వెలుతురును దిగమ్రింగి అంధకారమయములై కనబడ్డాయి. "జానకీ, నీవు కనబడలేదని మీ అవ్వా వాళ్లంతా యేడుస్తున్నారు. ఎక్కడ తప్పిపోయినావు? జాగ్రత్తగా వుండొద్దు" అని జానకిని చేయి పట్టుకొని తిరిగి వస్తున్నాడు సుందరం. ఆ కోమలహృదయాల్లో యెంతటి ప్రేమసుధ పొంగుచుండెనో యెవరి కెరుక! వధూవరులు దేవతాదర్శనానికి వస్తున్నట్లుగా సుందరం జానకిచెయ్యి పట్టుకొని గుళ్లోకి ప్రవేశించారు. జానకినాయనమ్మకు, తల్లికి కలిగిన ఆనందం వర్ణనాతీతం. ఎట్లాగైనా జానకిని సుందరానికే

యిచ్చేటట్టు చూడవలసినదని, యిరుగుపొరుగమ్మలు కలిసి ముచ్చటిస్తుండగా, జానకి ఆ మాటలకు సిగ్గుపడుచు నాయనమ్మ కొంగు పట్టుకొని నడుస్తూవుండగా యిల్లు చేరారు.

(తల్లి) వురేసుకొని, యేనుయ్యో గొయ్యో చూచుకుంటానని, ఆపైన నీయిష్టం వచ్చినట్లు చెయ్యొచ్చునని నిష్ఠురాలు పెడుతు సుందరాని కేమీతోచకుండా చేశారు. వారిచేత వీరిచేత అనేకపర్యాయాలు రామారావుగారు జానకిని తమ కొడుక్కు చేసికోమని కబురంపినా జవాబు చెప్పకపోవడంచేత, అభిమానం గలవాడగుట చేత, తలవనితలంపుగా అన్నిస్థితిగతులు బాగా వుండి బి. ఏ. చదువుకొంటున్న ఆనందరావు జానకిని పెండ్లిచేసుకోడానికి యిష్టపడడంచేత, సుందరానికికాకుండ, జానకిపెండ్లి చేసివేశారు రామారావుగారు.



"సుందరాన్ని చూడగానే, సంతోషము, సిగ్గు మిళితమైపోయింది"

3

సుందరానికి వేలు వేలు కట్నాలిస్తామని సంబంధాలు వస్తూవున్నాయి. తల్లిదండ్రులు పెండ్లి చేసుకోమని తంటాలు పెట్టారు. తన మనోనిశ్చయం యిన్నాళ్లనుండి దాచిపెట్టి, ఆఖరుకు విధిలేక రామారావుగారి కూతుర్ని తప్ప వేరే యే సంబంధం చేసుకోదలచుకోలేదని చెప్పేశాడు. కట్నంపైన ఆశపెట్టుకొని సుందరం తల్లిదండ్రు లెట్లాగైనా ఆ సంబంధం మానిపించాలనని, రామారావుగారి వంశం మంచిది కాదని, యింకా యేమేమో చెప్పి, మరోసంబంధం చేసుకోమని, లేకుంటే

ఈవార్తవిని సుందరం కొన్నాళ్లు పిచ్చిపట్టిపోయినట్లున్నా, 'ఉభయభ్రష్టుత్వం వుపరి సన్యాసం' యెందు కనుకున్నాడు కాబోలు, తల్లిదండ్రుల యిష్టప్రకారమే తహసిల్‌దారు గారి కొమార్తెను, అయిదువేల రూపాయల కట్నాన్ని అంగీకరించి అతివైభవంగా పెండ్లాడాడు.

## ౪

ఎన్ని నిబంధాలతో కట్టివేసినా విడిపోవడానికి దేనికైనా వీలవుతుందికాని, దినాన్ని వెంబడించి దినం పోతూనే వుంటుంది. జానకి అత్తవారింటికెళ్లి అనుకూలంగానే కాపరం చేస్తూ వున్నట్టే. కాని జానక్కి మొదటినుంచి కొంచెం స్వతంత్రబుద్ధి. అదే పెంకెతనంగా అందరికీ తోచేది. పెళ్లిమని యెవరేమన్నా సరే కల్లాకపటం లేకుండా జవాబు చెప్పేసేది. సావిత్రమ్మగారు చిన్నప్పటినుంచి ఆడదాని కింత నోరుదుడుకు పనికిరాదని, రేపత్తారింటి కెళ్లి అనుభవిస్తే తెలుస్తుందనీ, నయానా భయానా మందలిస్తూనే వుండేది జానకిని. కాని అది జానకి స్వభావమైపోయింది.



"నిన్ను మానాన్నా వాళ్లు మాట్లాడి నాగొంతుకు కట్టారు......అసలు పద్మాక్షుంటే యెల్లావుండే దనుకొన్నావు? నీమాదిరే దరిద్రపు మొఖ మనుకున్నావా?"

ఆనందరావుగారు పడకగదిలో జానకితో యేవో ముచ్చటలు మొదలుపెట్టారు. "నిన్ను మా నాన్నావాళ్లూ మాట్లాడి నా గొంతుకు కట్టారు. నాకు పదివేలరూపాయల ఆస్తితో భాగ్యాపురం పద్మాక్షి నిస్తామని మెన్నిసార్లో తిరిగారు. అసలు పద్మాక్షుంటే యెల్లా వుండే దనుకొన్నావు? నీమాదిరే దరిద్రపు మొఖ మనుకున్నావా? నిజంగా పద్మాక్షుంటే నాప్రాణాలన్నీ లేచివస్తాయి. పైగా పదివేల రూపాయలు వూరికే వచ్చిపడేవి" అని యేమేమో సాధిం

పను మొదలుపెట్టేటప్పటికి జానక్కి కడుపులోనుండి యేవిధమైన దుఃఖావేశాల్తో రోషం బయలుదేరింది. చివరకు వినివిని అంతులేకుండా వుంటే, పట్టలేక "మీరెల్లా అన్నా వొప్పుతుంది. పైగా మొన్ననే ప్లీడరు పరీక్షకూడా ప్యాసయినారుగా. ఆడవాళ్లం మేమంటే వొప్పదు. నన్నుకూడా మానాన్న సుందరంగారి కివ్వాలనుకోని డబ్బివ్వలేకేకదా మీకిచ్చింది. సుందరంగార్ని చూస్తే నాకుగూడ మీరు పద్మాక్షిని చూస్తేవున్నట్టే వుంటుందేమో" అని ముందూ వెనుకా ఆలోచించకుండా అనేసింది జానకి! నాటినుండి ఆనందరావుగారికి జానక్కి కండ్ల చూపులు, నోటిమాట లేనట్టుగానే లెక్క. అత్తమామలకు అరవచాకిరీ చెయ్యడమే కాని ఆలు మగల కంతంత మాత్రమే.

౫

కాలచక్రం గిర్రని తిరిగి పోయింది. పదేళ్లు జానకి తల్లిదండ్రుల ప్రాపున పల్లెత్తుమాట అనిపించుకోకుండా కాలం గడిపింది. రామారావుగారు, వియోగ భారం అనుభవిస్తున్న కూతురిని చూడలేక కాబోలు, యీలోకాన్ని వదిలేశారు. ఆపత్కాలంలో అయినవాళ్లందరు వచ్చి పరామర్శచేసిపోతూవచ్చారు. ఒకరోజురాత్రి రామారావుగారింటి ముందు యిద్దరు స్త్రీపురుషు లిట్లు ప్రసంగించుకొనుచుండిరి. "కానీ, జానకీ! నీవు చాలా సాహసం చేశావు. నీ వాడదానివి. అనవలసినమాట, అనగూడనిమాట అనెయ్యడమేనా? మంచీ, చెడ్డా యోచించుకోవద్దా? మగవాడి కేమి? తిరిగి పెళ్లికాలేదా? సంఘం బహిష్కరించిందా? పైగా మొదటివివాహంకన్నా రెండో వివాహం అతి వైభవంగా జరిగిందట కాదా! ఆరుశాస్త్రాలు చదివిన అవధాన్లగారి కూతుర్నే నటకదా యిచ్చింది? ఆడవాళ్లకు స్వాతంత్ర్య మివ్వాలని పెద్దపెద్దఉపన్యాసాలిచ్చే పెద్దలంతా ఆమోదించి విందు లారగించారా లేదా? అందరు తిని తాగి ఆనందించిన వాళ్లేకాని నీపై జాలితలచినవాళ్లొక్కరైనా వున్నారా? పైగా నీదే తప్పన్నారట కదా? మీయాయన పౌరుషం గలవాడు గనుకను, స్వతంత్రుడు గనుకను, యీదిక్కుమాలిన సంఘదురాచారాలకు మడిపడేవాడు కనుకను నీపైన యీగవాలకుండా యింతవరకు కాపాడేడు. ఇకముందు నీగతేమి కావాలె?"

"ముందు నాగతికికాని, యిప్పటి నాస్థితికికాని నే నెంతమాత్రము దుఃఖించను. ఇంతకన్నా యెక్కువగా యెంతమంది ఆడవాళ్లు అల్లాడుచున్నారో అనే నాదుఃఖమంతాను. ఏలాంటిమాట లానోటినుండివచ్చాయో అల్లాంటిమాటలే నానోటినుండి వచ్చాయే కాని యెక్కువ రాలేదు. ఆనోటిగుండా వచ్చినందుకు లోకమంతా బహిష్కరించడమా? ఆ నోటిగుండా వచ్చినందుకు లోకమంతా ఆనందించడమా? ఆడదాన్నై పుట్టినంతమాత్రాన ఆత్మగౌరవం చచ్చిపోవాలనా? తమ కిష్టం లేకపోతే యెంతమంది పెళ్లాలనైనా వదిలేసి పునః పునః పెండ్లికొడుకులు కావచ్చునేకాని, దైవం మీద భారంవేసి ప్రపంచసుఖాలే శాశ్వతమా

అని కర్మమనుకొని కాలంగడిపే ఆడవాళ్లను సంఘం బహిష్కరించడమా? మగడు వదిలేసిన పాపిష్టిదంటమా? అయిదువేలిస్తే యెంతమందినైనా అర్ధాంగిగా భావించడానికి హక్కుందే కాని ప్రాణసముడైనవాని ప్రస్తాపనే పాపకార్యమా? మంగళసూత్రం కంఠానికి బంధనమే కాని ప్రేమను బంధించగలదా? నాకు మానాభిమానాలు లేవని ప్రపంచమంతా సందేహిస్తూ వున్నదానికి తోడు దృఢపరచినదాన్నవుతాననే కాని భయం, లేకుంటే తానెట్లునన్ను త్యజించి ద్వితీయభార్యను చేసికొని తానూవొక మహాపురుషునట్లుతలెత్తుకొనితిరుగుచున్నాడో నేనుకూడ మరొకని చేపట్టి తనయెదురుగ తిరిగితే, యింకో మగవాడు యే పాపపుణ్యా మెరుగనిఆడదాన్ని ధైర్యంగా అల్లాడిపించడుకదా?"

"జానకీ! నీకు రానురాను మతి పోతున్నట్లున్నది. నీవాడదానివి. కష్టంలో వున్నావు గనుక మంచిచెడ్డ లాలోచించడం లేదు. ఈ



"జానకీ నీకు రానురాను మతిపోతున్నట్లున్నది......నీవు సుఖపడాలంటే ఆనందరావుగారికే అనుగ్రహించాలె."

జన్మంలో నీవు సుఖపడాలంటే ఆనందరావు గారికే అనుగ్రహం రావాలె. లేకుంటే నీ బ్రతుకంతటి పాపిష్టి బ్రతుకే వుండదు. నీమూలంగా నాకుకూడ అప్రతిష్ఠ వస్తూ వున్నాది. మీ సంసారాన్ని చెడగొట్టింది నేనేనని, నిజ మెరుగని లోకమంతా నిందిస్తున్నాది. పరలోకాన పరమాత్ముడు కాని యీ లోకంలో ప్రజ లనుగ్రహిస్తేనే కాని మోక్షం లేదు. నీపై నాకు నిష్కళంకమైన ప్రేమవున్నమాట నిజమే. కాని మన ధర్మశాస్త్రాలు దాన్ని కట్టివేశాయి. నే నింక మాట్లాడ దలచుకొనలేదు. నేను తెల్లవారే వెళ్లిపోతున్నాను. ముందు సంగతి ఆలోచించి మరీ నీకు కనబడుతాను" అని పురుషుడు లేచిపోయినాడు. ఈతడే మన సుందరంగారు. జానక్కి సుందరంగారి మాటలవలన మనసు బాగా నొచ్చింది. ఎవరిని తన ప్రాణసముడని భావించుచుండెనో, ఆ సుందరం కూడ తూలనాడాడు కదా అని దుఃఖం యినుమడించింది. బ్రతుకే వ్యర్థమనుకొన్నది.

## ౬

ఆనందరావుగా రప్పుడే కోర్టు కెళ్లారు. "పోస్టుమాన్" అని కేక వినబడేసరికి, ఆనంద రావుగారిభార్య విశాలాక్షమ్మ అమ్మ వ్రాయించిన వుత్తరమని ఆదుర్దాతో వచ్చి అందుకొన్నది. వాకిటతలుపు బిగించి తన గదిలో కెళ్లి కవరు చించి చూచేటప్పటికి ఆశాభంగ మైనది.

"మహారాజశ్రీ ఆనందరావుగారికి నమస్కారములు:—

నాకును మీకును ముఖపరిచయము లేకపోయినను మీరెట్లు నాహృదయమున నాటియున్నారో నేనుగూడ నట్లే మీ హృదయమున నాటియుండెద నని తలంచెదను. మీరు విద్యాసంపన్నులు. భూతదయాపశ్చాత్తాపములు లేకుండ నుండజాలరు. మీ ప్రథమభార్య జానకికి మీ రొసంగిన శిక్ష కడు దారుణమైనది. ఆమె వట్టి కల్లాకపట మెరుగని అమాయకురాల్ను, హృదయ మెంతొ బట్టబయలో గుణము లంతనిష్కళంకములు. పది వత్సరములనుండి తండ్రిప్రాపున జీవచ్ఛవమైయున్నది. ఇకముందామెకు దిక్కు లెవరును తమకన్న లేరు. ఆమె జీవితశేషమున గలుగబోవు మానావమానములు మీవిగానే తలంప వలసియుండును. ఆడప్రాపు లేనివారము కాము గనుక యీపాటి గ్రహింపలేకపోరు. నాపవిత్రభావములే నన్నిద్దాని వ్రాయ బురిగొల్పినవి. మీ అభిప్రాయమును తెలియపరచిన వెంటనే నేను స్వయముగ ఆమెను వెంటబెట్టుకొనివచ్చి తమయింట వదలగలను: అనుగ్రహించగలరు.

ఇట్లు: హితైషి
సుందరం."

విశాలాక్షికి తాను ద్వితీయభార్యయని తెలుసుకోవడం యిదే ప్రథమం. తల్లిదండ్రులైన తనతో చెప్పలేదని చాలా కుందింది. జానకి ప్రథమభార్య అయినప్పటికి వదిలేసి యింత కష్టపెట్టుచున్నట్లు తెలిసికొనుటకు హృదయం పరితపించింది. ఆనందరావు అంతరాత్మ మహా గూఢమని తెలిసికొన్నది. సమయమొస్తే తన్నుకూడ వదిలేసి మరోపెళ్లి

చేసుకోడానికి వెనుకదీసేవాడు కాడని గ్రహించింది. ఉత్తరం దాచేసి నెమ్మదిగా ఆనందరావుగారి తత్వం గ్రహిస్తామని వూరుకొంది. ఆనందరావుగారు కోర్టునుంచీ వచ్చి క్లబ్బుకెళ్లి రాత్రిభోజనానికి వచ్చారు. విశాలాక్షి ముఖలక్షణాల్లో యేదో మార్పు కనిపించింది. కారణ మేమిటో గ్రహించలేకపోయినాడు. క్రమేణ కారణం విచారించడానికి మొదలుపెట్టేడు. విశాలక్షి అక్కగారిని పిలిపించుకొనవలసినదని, 'జరిగిపోయిం దేమో జరిగిపోయిందని, లేకుంటే తనకు ముందుగానే తెలిసుంటే ఆనందరావ్రను పెండ్లి చేసికొనేవుండేది కాదని, యింకా యేమేమో కమామిషి జరిగింది. ఆనంద రావుగారు తెల్లపొయ్యారు. అణగిమణిగున్నంతమాత్రాన ఆడవాళ్లకు స్వతంత్రభావాలు ఆరిపోతా యనుకోడం, అంతమాత్రాన సందేహపడ్డం పిచ్చనిన్నీ గ్రహించాడు. జానకిని వెంటబెట్టుకొని స్వయంగానే రావాలెనని బయలుదేరి వెళ్లాడు. సుందరం కూడ ఆనందరావుగారు జబా బివ్వకపోవడంచేత జానకిని వెంటబెట్టుకొనే వెళ్లాలనుకొని బయలుదేరి వచ్చాడు. దైవసంఘటన మేమో కాని యిద్దరు వొకేరోజు జానకిని చూడడానికి వచ్చారు. సుందరంకూడ తనమీద దయతప్పేడని మూడురోజులకు ముందుగానే జానకి శరీరం వదిలేసిందనివిన్నారు. ఆనందరావుగారు సుందరం వొకరొకరిని వేడికన్నీళ్లతో చూచుకొన్నారు.

# మే మేడుగురము

నెట్టి లక్ష్మీనరసింహము గారు

[వర్డ్స్వర్తుకవి రచియించిన యొక పద్యమున కనువాదము]

ఊపిరిని దేలికగఁ దీయుచుండి, మేను
    నందు జీవసత్త్వంబుఁ బ్రత్యంగమునను
బూర్తిగాఁ గల్గి యున్నట్టి ముగ్ధబాల
మృత్యువును గూర్చి యేమి తా నెఱుంగనేర్చు?

కాఁపు కన్నియ నొకతెను గంటి నేను:
ఎనిమిదేఁడులు తనకున్నవనియె నామె;
ఉంగరంబుల భంగిని వంగి, యొత్తు
గాఁగ ముంగురుల్ మొగమున మూఁగుచుండె.

పల్లెటూరి తీరు గల యా బాల ముతుకు
గల్గినట్టి గుడ్డల మేనఁ గట్టుకొనియె;
సుందరము, లామె కను లతిసుందరములు:
హర్ష మొందితి నా కన్నె యందమునకు.

"అక్కసెల్లెండ్రు నీకు మీర లన్నదమ్ము
లెందఱో చిన్నకన్నెరో, యెఱుఁగఁ జెపుమ?"
"ఎందఱా? అందఱము కూడి యేడుగుర" మ
టంచు వింత పడుచు ననుఁ గాంచె పడుచు.

"ఎచట నున్నారు వారు, నాకెఱుఁగఁ జెపుమ;"
ఇట్లడుగ నామె పలికె: "మేమేడుగురము;
అందు నిద్దఱు కటకంబునందుఁ గలరు;
ఇద్దఱోడలపై నెక్కి యేఁగినారు.